మీ కోసం..

కూకట్‌పల్లి సర్కిల్
పారిశుధ్య విభాగం సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ గురించి సమస్యలుంటే సంప్రదించవచ్చు. రోజూ వీధుల్లో స్వీపింగ్ చేయకుంటే, రోజూ చెత్త తరలించకపోయినా, రోడ్లు, వీధుల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతున్నా సంబంధిత అధికారులు, సిబ్బందికి తెలియజేవచ్చు. సర్కిల్ పరిధిలో ఎస్‌ఎఫ్‌ఏలు (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్), ఎస్‌ఆర్‌పీ (శానిటరీ రిసోర్స్ పర్సన్), శానిటరీ జవాన్లు స్పందించకుంటే శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు- 7032318555లో సంప్రదించవచ్చు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ (119)

ఎస్. బుజ్జి, జవాన్	- 9705820221
ఎం. చైతన్య ప్రకాష్	- 8341412417
జి. నవీన్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9618074129
వి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎఫ్ఏ	- 7330806371
ఎస్.పి. సంపత్, ఎస్ఎఫ్ఏ	- 9059115554
పి. శ్రీను, ఎస్ఎఫ్ఏ	- 9704067434
టి. రాజు, ఎస్ఎఫ్ఏ	- 9989678732
ఎస్. మల్లేష్, ఎస్ఎఫ్ఏ	- 9573208413
జి. రాము, ఎస్ఎఫ్ఏ	- 9949421184

బాలానగర్ డివిజన్ (120)

డి. నర్సింగ్ రావు, జవాన్	- 9000994021
జె. భోలా శంకర్, ఎస్ఎఫ్ఏ	- 9347173269
వి. పాండు, ఎస్ఎఫ్ఏ	- 8121220716
వీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఎఫ్ఏ	- 9949761255
కె. నాగరాజు, ఎస్ఎఫ్ఏ	- 9912889686
మహేష్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9000446552

కూకట్‌పల్లి డివిజన్ (121)

మహేందర్, జవాన్	- 9290050897
ఎన్. వినయ్ కాంత్ రెడ్డి, ఎస్ఆర్‌పీ	- 7794036228
ఎం. విజయ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9848157123
కొండల్ రావు, ఎస్ఎఫ్ఏ	- 8885600066
ఎ. డానియేల్, ఎస్ఎఫ్ఏ	- 9985707246
ఖాజా ఖరీంబాబా, ఎస్ఎఫ్ఏ	- 9908823333
జి.స్వామి, ఎస్ఎఫ్ఏ	- 9701519748
ఆర్. సత్తయ్య, ఎస్ఎఫ్ఏ	- 9348637999
బి. రాములు, ఎస్ఎఫ్ఏ	- 9618238697
కె. రవీందర్ నాయక్, ఎస్ఎఫ్ఏ	- 9441565300
ఎ. రవి, ఎస్ఎఫ్ఏ	- 9348666199

వివేకానందనగర్ డివిజన్ (122)

కె. కుమార్, జవాన్	- 8978247594
డి. సుదర్శన్, ఎస్ఎఫ్ఏ	- 8008215886
తులసీదాస్, ఎస్ఎఫ్ఏ	- 9959479089
వై. శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ	- 9393633499
ఎన్. రమేష్ నాయక్, ఎస్ఎఫ్ఏ	- 9347171465

హైదర్‌నగర్ డివిజన్ (123)

ఎస్. సత్యనారాయణ, ఎస్ఆర్‌పీ	- 9652225414
కె. వెంకట్‌రావు, ఎస్ఎఫ్ఏ	- 9704831339
కె. రవీందర్, ఎస్ఎఫ్ఏ	- 9010128572
వి. వెంకట రమణ, ఎస్ఎఫ్ఏ	- 8919750110
కె. భరత్ రాకేష్, ఎస్ఎఫ్ఏ	- 7995002799
కె. శ్రీకాంత్, ఎస్ఎఫ్ఏ	- 8099949959
సంజీవ్‌రావు, ఎస్ఎఫ్ఏ	- 9110755630
ఎన్. గోపాల్, ఎస్ఎఫ్ఏ	- 9618524606
సురేష్, ఎస్ఎఫ్ఏ	- 7799854437

ఆల్విన్‌కాలనీ డివిజన్ (124)

యెల్లయ్య, జవాన్	- 9848213521
జె.ఎ. నాగేశ్వర్ నాయక్, ఎస్ఆర్‌పీ	- 7386627444
మల్లేష్, ఎస్ఎఫ్ఏ	- 8977858373
కె. వెంకట్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏ	- 8008754018
ఎన్. జితేందర్, ఎస్ఎఫ్ఏ	- 7207510690

టీజీఎస్‌పీడీసీఎల్
కొండాపూర్ డివిజన్ సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రాకపోకల్లో అంతరాయం, అధిక బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్, న్యూ కనెక్షన్, మీటర్ల మార్పిడి ఇతరత్రా ఏ సమస్య ఉన్నా నేరుగా లేదా ఫోన్లలో అధికారులను సంప్రదించవచ్చు. టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని డీఈ, ఏడీఈ, ఏఏఈలు, ఏఈలు, ఎఫ్‌వోసీ నంబర్లలో అత్యవసరం అయితే 24/7 సంప్రదించవచ్చు. డీఈ రాసూరి శ్యామ్‌కుమార్- 7901093676.

కేపీహెచ్‌బీ సబ్ డివిజన్

బి. మాణిక్యాలు, కేపీహెచ్‌బీ ఏడీఈ	- 9490156724
బి. విజయప్రకాష్, కేపీహెచ్‌బీ ఏఏఈ	- 9440813157
కేపీహెచ్‌బీ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153506
ఎస్.భీమా లింగప్ప, బాలాజీనగర్ ఏఈ	- 9440813159
బాలాజీనగర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490610180

కొండాపూర్ సబ్ డివిజన్

సీహెచ్ కమలాకర్‌రెడ్డి, కొండాపూర్ ఏడీఈ	- 8332872867
ఎస్. రంగారెడ్డి, కొండాపూర్ ఏఏఈ	- 9440813168
కొండాపూర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153516
ఎన్.రాకేష్‌కుమార్‌గౌడ్, అల్లాపూర్ ఏఈ	- 9491067509
అల్లాపూర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 7382295953
యు. కిషోర్, వైట్‌ఫీల్డ్ ఏఈ	- 8985538737
వైట్‌ఫీల్డ్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153516


గుంతలతో వాహనదారుల ఇబ్బందులు


బురద రోడ్డులో ఇబ్బందులు పడుతున్న పాదచారులు


నిజాంపేట్ గ్రామంలో పైప్‌లైన్ పనులు పూర్తయిన వేయని రోడ్డు

గుంతలమయంగా రోడ్లు

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నిజాంపేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ నిజాంపేట్ విలేజ్‌లోని రోడ్లన్నీ కంకర తేలి, గుంతల మయంగా మారాయి. ఈ సమస్యతో వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పాత గ్రామ పంచాయితీరోడ్డుకు ఇరు వైపులా పైప్‌లైన్ వేయించిన అధికారులు వెంటనే రోడ్డు నిర్మించాల్సి ఉంది. కానీ నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారే ఆరోపణలు వస్తున్నాయి. ఈ రోడ్డు మీదుగా వాహనాల రాకపోకలతో పాటు, పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, నిజాంపేట పాత పంచాయితీ కార్యాలయంలో ప్రక్కనే గుంతలు మయంగా మారిన రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించాలని కోరుతున్నారు. నిజాంపేట్ గ్రామ కమాన్ నుంచి విలేజ్‌లోకి వస్తున్న రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద రోడ్డుపై కంకర తేలి ప్రమాదకరంగా మారింది. దీనికి కూడా మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


నిజాంపేట్ ప్రధాన రహదారి సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద కొట్టుకు పోయిన రోడ్డు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.23, బెండకాయ రూ.23, పచ్చి మిర్చి రూ.25, బజ్జి మిర్చి రూ.18, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.51, క్యాబేజీ రూ.15, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.43, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.35, గోరు చిక్కుడు రూ.23, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.31, కీర రూ.18, దోసకాయ రూ.16, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.55, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటి కాయ రూ.8-9, చామగడ్డ రూ.33, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడి కాయ రూ.40, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.55, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.45. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మట్టి వడ్డెర బస్తీలో బంగారు మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవం


వేడుకలను ప్రారంభించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్


బోనాలతో ఆలయానికి తరలి వస్తున్న మహిళలు

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట మట్టి వడ్డెరబస్తీలో శుక్రవారం బంగారు మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా బస్తీ మహిళలు బోనాలతో తరలి వచ్చి అమ్మవారి బోనం సమర్పించి భక్తితో కొలిచారు. మట్టి వడ్డెర సంఘం కమిటీ సభ్యుడు మట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలకు హాజరైన కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులను శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లేష్, శ్రీను, వేముల కుమార్, మక్కల నరేష్, కుమార్, గోపాల్, సాయి, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, మట్టి వడ్డెర బస్తీ ప్రజలు పాల్గొన్నారు.


ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

పోలీసులతో సమావేశమైన ఆటోయూనియన్ నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ కేపీహెచ్‌బీ ఆటోడ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో జానయ్యతో సమావేశమయ్యారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్లకు సంబంధించి ఆటో డ్రైవర్లు, ఓనర్ల నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికైంది. మర్యాదపూర్వకంగా పోలీసులను కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వోలు నేరాల నియంత్రణకు సహకరించాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఆటో ఎక్కితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ఆటోలు నడిపేలా యూనియన్ నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు అంకాల శ్రీరాములు, అధ్యక్షులు జి.వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, బాలు, శ్రీనివాసరావు, యుగేందర్, నరేష్, మారుతి, రామారావు, సోమేష్, సర్వేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తుకు బాటలు వేసుకునే దిశగా విద్యార్థులు ఆలోచన ఉండాలని హార్ట్‌ఫుల్ ప్రోగ్రాం ఇన్‌చార్జి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం హార్ట్‌ఫుల్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులు ఒత్తిడి జయంతి మానసిక ఆరోగ్యంపై ఎలా దృష్టి సారించాలనే దానిపై వివరించారు. మెడిటేషన్ ద్వారా మానసికంగా ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ, తోటి వారికి సహాయం చేసే గుణాలను కలిగి ఉన్నప్పుడే మన జీవితానికి సార్థకత లభిస్తుందన్నారు. ఆహారపు అలవాట్లను కూడా ఇప్పటి నుంచి మార్చుకుంటే భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయన్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వెంకటయ్య పర్యవేక్షించారు.


పాల్గొన్న విద్యార్థులు


ఎర్రగడ్డ చర్చి ఆస్పత్రిలో కార్యకర్త నర్సింగ్‌రావును పరామర్శిస్తున్న బండిరమేష్

కార్యకర్తను పరామర్శించిన బండి రమేష్

ఫతేనగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త నర్సింగ్‌రావును కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పరామర్శించారు. బేగంపేటకు చెందిన నర్సింగ్‌రావు అనారోగ్యంతో ఎర్రగడ్డ చర్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలిసిన రమేష్ శుక్రవారం పార్టీ నాయకులతో నర్సింగ్‌రావును కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పార్టీ నాయకులు శ్రీనివాస్, అరుణ్, రమాదేవి, పర్వేజ్ బండి రమేష్ వెంట ఉన్నారు.

నేడు కూకట్‌పల్లి కోర్టులో మెగా లోక్ అదాలత్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి న్యూ కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులకు సత్వరమే పరిష్కారం చూపేందుకు ఇదొక చక్కని వేదిక అని న్యాయవాదులు సూచిస్తున్నారు. చిన్నచిన్న విషయాలకు పట్టింపులకు పోయి కోర్టుల చుట్టూ వాయిదాల పేరుతో సమయం వృథా చేసుకోకుండా రాజీ మార్గంవల్ల ఇరువురికి మంచి జరుగుతుందన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పోలీస్ స్టేషన్లు, మీ కేసులు వాదిస్తున్న అడ్వకేట్స్‌ను సంప్రదించి లోక్ అదాలత్‌కు హాజరు అయితే పరిష్కారం దొరుకుతుందన్నారు.


స్కూల్ భవనాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

త్వరలో స్కూల్ భవనం అందుబాటులోకి..

బాలానగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): బాలానగర్ చర బండరాజు కాలనీ ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎస్సార్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్) ఫండ్స్‌తో గ్లాండ్ ఫార్మ కంపెనీ వారి సౌజన్యంతో నిర్మిస్తున్న స్కూల్ భవనాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు యాదగిరి, ఓదయ్య స్వాతి, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్‌కుమార్, రామచంద్రాచారి, ఎండీ సోఫీ పాల్గొన్నారు.

కనకదుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు


పూజల్లో పాల్గొన్న మహిళలు

ఫతేనగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డు జవహర్‌నగర్ కాలనీలోని కనకదుర్గా, కాళీమాత, శాతలాదేవి ఆలయంలో శుక్రవారం అర్చకుడు దోర్బల కాశీనాథశర్మ పర్యవేక్షణలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పసుపు బొట్టు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.


కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీఎస్సీ, సైబరాబాద్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తిచేసుకున్న 14వ బ్యాచ్ మార్గదర్శక్, 4వ బ్యాచ్ సంఘమిత్రలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.
- హైదరాబాద్ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి):

టీపీసీసీ లేబర్ సెల్ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా భాస్కర్



బాలానగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ లేబర్ సెల్ సోషల్ మీడియా విభాగం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సప్పిడి భాస్కర్ నియమితులయ్యారు. ఈ నియామక ఉత్తర్వులను టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్.ప్రకాశ్‌గౌడ్ శుక్రవారం గాంధీభవన్‌లో భాస్కర్‌కు అందజేశారు. ప్రస్తుతతం కూకట్‌పల్లి నియోజకవర్గ టీపీసీసీ లేబర్‌సెల్ అధ్యక్షుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్న అయనను రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించడంపై టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్. ప్రకాశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ కార్మిక సంక్షేమ మండలి ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, అన్ని రంగాల కార్మికులకు అందేలా కృషి చేస్తానన్నారు. ఏ కార్మికులు నష్ట పోకుండా ప్రభుత్వ పథకాలు, కార్మిక చట్టాలు, కార్మికుల హక్కుల సాధనకు అన్ని చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

సీబీఎఫ్‌సీ ప్యానల్ మెంబర్‌గా రేవతి


బసవోజు రేవతి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) అడ్వైజరీ ప్యానల్ మెంబర్‌గా కేపీహెచ్‌బీకి చెందిన బసవోజు రేవతి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి షిఫాలి కుమార్ ఆమెకు ఓ లెటర్ పంపించారు. కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో నివాసం ఉండే రేవతికి ఫిల్మ్ సర్టిఫికేషన్ మెంబర్‌గా నియమితులు కావడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. రెండేళ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు.

కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకు దివ్యాంగుల సత్కారం


అథవాలేను సత్కరిస్తున్న న్యాశక్తి దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ప్రపంచ దివ్యాంగ దినోత్సవానికి కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు హాజరయ్యారు. ఆలిండియా డిజేబుల్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు సమక్షంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి సోషల్ జస్టిస్ రాందాస్ అథవాలేను న్యా శక్తి దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో వేల్పు గొండ వెంకటస్వామి, చిరంజీవి, లక్ష్మీపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

ఇబ్బందుల్లో వృద్ధులు, దివ్యాంగులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరం విస్తరిస్తుండడంతో పాటు వాహనదారుల తాకిడి కూడా ఎక్కువైంది. దీంతో పాదచారులు రోడ్లను కాలినడన దాటుతూ నిత్యం ప్రమాదాల బారిన పడేవారు. ప్రమాదాల నివారణకు నగరంలోని ప్రధాన కూడళ్లలో పాదచారుల వంతెనల నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్, షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాల్లో పాదచారుల వంతెనలను నిర్మించాలని నిర్ణయించారు. ఉషోదయ టవర్స్ సమీపంలోని వంతెనకు సుమారు రూ.1.5 కోట్లు, ఐడీపీఎల్ చౌరస్తాలోని వంతెనకు సుమారు రూ.80 లక్షలను వెచ్చించారు. అయితే ఐడీపీఎల్‌లోని లిఫ్ట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. యువకులు కాలినడకన పైకి వెళ్తున్నారు. కానీ వృద్ధులు, దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని లిఫ్ట్‌ను సైతం ఏర్పాటు చేశారు. కానీ లిఫ్ట్ సరిగా పనిచేయకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన లిఫ్ట్‌ను బాగుచేయాలని కోరుతున్నారు.

ఆలోచనలేకుండా నిర్మాణం..

చింతల్, ఐడీపీఎల్ చౌరస్తాల్లో ఎక్కువగా రోడ్డు దాటే పాదచారుల కోసం ఐడీపీఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఏమాత్రం ఆలోచన లేకుండా లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన వంతెన ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, అదే గణేష్‌నగర్‌లో లేదా చింతల్‌లో ఏర్పాటు చేస్తే బాగుండని పలువురు సూచిస్తున్నారు. అదేవిధంగా షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాలో కాకుండా సాగర్ హోటల్ సమీపంలో ఏర్పాటుచేస్తే బాగుండని పలువురు తెలుపుతున్నారు.


ఐడీపీఎల్‌లో పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బ్రహోత్సవాల్లో భక్తుల చేత పూజలందుకుంటున్న విజయదుర్గాదేవి అమ్మవారు

రాయదుర్గం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లోని ధర్మపురి క్షేత్రంలో విజయదుర్గాదేవి 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనము, ధ్వజారోహణ, అమ్మవారికి మంగళస్నానములు, అభిషేకము, హోమం, అలంకరణ, అర్చన, నీరజనము, మంత్ర పుష్పములు, పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు సహస్రనామార్చన, పల్లకీ సేవ, సాంస్కృతిక కారయక్రమాలు, రాజోపచారములు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.



కొండా విజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న క్రీడాకారులు

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: కొండావిజయ్

చందానగర్, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండావిజయ్ అన్నారు. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న శిక్షకులు, క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. స్టేడియంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కాగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా క్రీడాకారులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శిక్షకులు లక్ష్మణ్, మహేష్, నవీన్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న సంజీవరెడ్డి

టీపీసీసీ లేబర్ సెల్ వైస్ చైర్మన్‌గా నల్లా సంజీవరెడ్డి నియామకం

మియాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ లేబర్ సెల్ వైస్ చైర్మన్‌గా నల్లా సంజీవరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం గాంధీ భవన్‌లో లేబర్ సెల్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో భాగంగా నల్లా సంజీవరెడ్డికి వైస్ చైర్మన్ పదవిని కేటాయిస్తు టీపీసీసీ నాయకత్వం నియామక పత్రాని అందజేసింది.



కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఎస్సీఎస్సీ, సైబరాబాద్ పోలీసుల సంయుక్త ఆద్వర్యంలో శిక్షణ పూర్తిచేసుకున్న 14వ బ్యాచ్ మార్గదర్శక్, 4వ బ్యాచ్ సంఘమిత్రలకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.
- హైదరాబాద్ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి):



ఎగిసి పడుతున్న మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విద్యుత్ షాక్‌తో డెకరేషన్ గోదాం దగ్ధం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో పెళ్లి డెకరేషన్ గోదాం కాలి బూడిదైంది. కొంపల్లి మున్సిపల్‌లోని జయభేరిలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న వెంకటేశం ఖాళీ స్థలాన్ని డి. మాధవరెడ్డి లీజ్‌కు తీసుకున్నాడు. ఆ స్థలంలో గోదాంను ఏర్పాటు చేసి, అందులో పెళ్లి డెకరేషన్ సామగ్రిని నిలువ చేస్తుంటారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గోదాం లో ఒక్క సారిగా దట్టమైన మంటలు వ్యాపించి, పొగ రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చుట్టు ప్రక్కల ఉన్న అపార్టుమెంట్ వాసులు, కాలనీవాసులు గమనించి పేట్‌బషీరాబాద్ పోలీసులకు, జీడిమెట్ల అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బం ది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను చల్లార్చారు. దీంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరుగపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అత్తింటి వేధింపులు తాళలేక

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

రాయదుర్గం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భర్త, అత్తల వేదింపులు తాళలేని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చిత్తాపూర్ గ్రామానికి చెందిన మొక్కపాటి శ్రీనివాసరావు పెద్ద కుమార్తె వెంకట నాగలక్ష్మి (28) మియాపూర్ మాతృ శ్రీనగర్‌లో ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. నాగలక్ష్మికి 2018లో వివాహం చేయగా, ఓ పాప పట్టింది. భారాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో 2019లో విడాకులు తీసుకున్నారు. దీంతో తల్లిదండ్రులు నాగలక్ష్మికి నగరంలో ఉంటున్న ఏలూరుకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ మనోజ్‌కు ఇచ్చి ఈ ఏడాది ఆగస్టు 22న రెండో వివాహం జరిపించారు. పెళ్లైన నాటి నుంచి నాగలక్ష్మిని మనోజ్ కొడుతూ, దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడు. అతడికి మనోజ్ తల్లి సహకరించేది. నాగలక్ష్మికి తల్లిదండ్రులు గతంలో తమ స్వగ్రామంలో 1.5 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఆ భూమిని తన పేరు మీద రాయాలని, ఆ భూమిపై వచ్చే ఆదాయం తనకే ఇవ్వాలని నాగలక్ష్మిని భర్త వేధించేవాడు. ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దే ఉండే అతను భార్యను వేధించడమే పనిగా పెట్టుకున్నాడు. అంతేకాకుండా నాగలక్ష్మికి మొదటి భర్త ద్వారా పుట్టిన పాపను హాస్టల్‌లో వేస్తానని బెదిరించేవాడు. భర్త తనను వేధిస్తున్న తీరును నాగలక్ష్మి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పేది. తల్లిదండ్రులను వచ్చి తన సమస్యను పరిష్కరించాలని కోరేది. ఇదే క్రమంలో కొద్ది రోజులుగా మనోజ్ భార్యను విపరీతంగా కొడుతున్నాడు. ఇదిలా ఉండగా.. నాగలక్ష్మి విషం తాగిందని, ఆస్పత్రిలో చేర్పామని మనోజ్ ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. ఆస్పత్రిలో చేరిన నాగలక్ష్మి చికిత్స పొందుతూ గురువారం రాత్రి చనిపోయింది. తన కుమార్తె మృతికి ఆమె భర్త మనోజ్, అత్త లక్ష్మిల వేధింపులే కారణమని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



గుంతలతో వాహనదారుల ఇబ్బందులు



బురద రోడ్డులో ఇబ్బందులు పడుతున్న పాదచారులు

గుంతలమయంగా రోడ్లు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మించాలని స్థానికుల డిమాండ్



నిజాంపేట్ ప్రధాన రహదారి సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద కొట్టుకు పోయిన రోడ్డు



నిజాంపేట్ గ్రామంలో పైప్‌లైన్ పనులు పూర్తయిన వేయని రోడ్డు

నిజాంపేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ నిజాంపేట్ విలేజ్‌లోని రోడ్లన్నీ కంకర తేలి, గుంతలమయంగా మారాయి. ఈ సమస్యతో వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పాత గ్రామ పంచాయితీరోడ్డుకు ఇరు వైపులా పైప్‌లైన్ వేయించిన అధికారులు వెంటనే రోడ్డు నిర్మించాల్సి ఉంది. కానీ నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారే ఆరోపణలు వస్తున్నాయి. ఈ రోడ్డు మీదుగా వాహనాల రాకపోకలతో పాటు, పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, నిజాంపేట పాత పంచాయితీ కార్యాలయంలో ప్రక్కనే గుంతలు మయంగా మారిన రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించాలని కోరుతున్నారు. నిజాంపేట్ గ్రామ కమాన్ నుంచి విలేజ్‌లోకి వస్తున్న రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద రోడ్డుపై కంకర తేలి ప్రమాదకరంగా మారింది. దీనికి కూడా మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బీహెచ్ఈఎల్ ఈడీ కెబీ.రాజాని కలిసిన కాంట్రాక్టర్లు

ఖేల్‌కాలనీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి.రాజాను కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. కాలనీలోని పరిపాలన భవనంలో హెచ్ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఈడీని కలిసి సమస్యలపై చర్చించారు. భెల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింహారావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు బసవశంకరరావు, అంజయ్య, రాజ్‌కుమార్, జయచంద్ర, మోహన్ ఇతర గుత్తేదార్లతో కలిసి ఉన్నతాధికారులను కలిసి సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి పనులకోసం వస్తున్న కార్మికులను పోలీస్ వెరిఫికేషన్ క్లియరెన్స్ తీసుకువస్తేనే పరిశ్రమలోకి అనుమతిస్తామని, గుర్తింపు కార్డులు ఇస్తామని అనడం తో సర్టిఫికెట్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పొట్ట చేత పట్టుకుని జీవనాధారం కోసం ఇక్కడ పనిచేయడానికి వస్తున్న కాంట్రాక్టు కార్మికులకు స్థానిక చిరునామా ఉండాలనడం భావ్యం కాదన్నారు. పోలీస్ వెరిఫికేషన్ క్లియరెన్స్‌పై సడలింపు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ సడలింపు ఇవ్వాలని ఈడీని కోరారు. కాంట్రాక్టు కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యను పరిష్కరించాలన్నారు. టౌన్‌షిప్‌లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లన కేటాయిస్తే వాటికి మరమ్మతులు చేయించుకుని కాంట్రాక్టు కార్మికులకు ఉండేందుకు ఏర్పాటు చేసుకుంటామన్నారు. వినతులపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి.రాజా సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే గాంధీ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రాయదుర్గం, గచ్చిబౌలి, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ల పరిధిలో 3.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, నాగేందర్ యాదవ్‌లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్లలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, మురుగు నీటి పారుదల వంటి అత్యంత ముఖ్యమైన వసతుల కల్పనకు ముందస్తు ప్రణాళికలతో పనులు చేస్తున్నా మన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ. 1.03 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేశారు. వీటిలో టెలీకామ్ నగర్‌లో రూ. 33 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఖాజాగూడలోని సాయి ఐశ్వర్య కాలనీలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు పనులు, మధురానగర్‌లో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని విఠల్‌రావు నగర్‌లో రూ. 32 లక్షలు, కావూరి హిల్స్‌లో రూ. 34 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అదే విధంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, సైబర్ మిడోస్ కాలనీలో రూ. 1.43 కోట్లతో నిర్మించబోయే సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాన చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ధర్మగారి రవీందర్ రెడ్డి, నీరుడి గణేష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రాజు యాదవ్, కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

మెడికవర్ ఫ్యామిలీ కార్డును ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్



మెడికవర్ ఫ్యామిలీ కార్డును ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్, డాక్టర్లు అబిలాష్, పి.ప్రదీప్‌రెడ్డిలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని దాని కాపాడుకునేందుకు మెడికవర్ ఫ్యామిలీ కార్డు లాంటివి ఎంతో ఉపయోగపడుతాయని ట్రాఫిక్ ఏసీపీ హరి ప్రసాద్ అన్నారు. మెడికవర్ ఆస్పత్రి కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును శుక్రవారం మాదాపూర్ ఆస్పత్రిలో ఏసీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుటుంబ కార్డు నాణ్యమైన ఆరోగ్యాన్ని సామాన్యులకు చేరువ చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా కుటుంబ సంరక్షణను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ఈ ఫ్యామిలీ కార్డు ఒక ముందడుగు అన్నారు. సెంటర్ హెడ్ డా.అబిలాష్ ముసునూరి మాట్లాడుతూ మెడికవర్ ఫ్యామిలీ కార్డ్‌తో రోగులతో బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో ఆరోగ్య సేవలు విస్తరించడానికి ఇదొక మార్గమం అన్నారు. డా. పి.ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్డుతో ఎక్కడ ఉన్నా నాణ్యమైన ఆరోగ్య సేవలు పొందవచ్చన్నారు.

ఆకట్టుకుంటున్న రంగురంగుల మొక్కలు



రాయదుర్గం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): గోపనపల్లి తండా ఫ్లైఓవర్ కింద డివైడర్ మధ్యలో గ్రీనరీ కోసం ఏర్పాటు చేసిన పలు రకాల మొక్కలు ప్రయాణికులను అక్కట్టుకుంటున్నాయి. నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి లింగంపల్లి, తెల్లాపూర్ వైపు వెళ్లే వాహనాల సౌలభ్యం కోసం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ. 28.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై 20న ప్రారంభించారు. అయితే ఈ ఫ్లైఓవర్ కింద ఉన్న విశాలమైన డివైడర్ స్థలంలో అధికారులు గ్రీనరీ కోసం పలు రకాల మొక్కలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని సుందరీకరించారు. ఇప్పుడు ఆ మొక్కలు విభిన్న రంగులతో సుందరంగా మారింది. ఈ ప్రాంతంలో వెళ్లే ప్రయాణికులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.







రాయదుర్గం మల్కాం చెరువు వద్ద రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

రోడ్డును విస్తరించి స్తంభాలను వదిలేశారు

మియాపూర్ డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంలోని పలు విభాగాల అధికారుల మధ్య సమన్వయ లోపం కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితి రాయదుర్గంలో నెకొంది. మల్కాం చెరువు వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు రోడ్డును విస్తరించారు. అయితే ఇది వరకే అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా రోడ్డును విస్తరించడంతో అవి రోడ్డు మధ్యలోకి వచ్చాయి. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఐటీ ఉద్యోగులు గచ్చిబౌలి, మాదాపూర్, నానక్‌రామ్ గూడ ఐటీ జోన్ నుంచి మెహిదీపట్నం, మణికొండ, షేక్‌పేట్ వైపు వేలాదిగా వాహనాలతో తమ గమ్యస్థానాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహన దారులు రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను ఢీకొనే ప్రమాదం ఉంది. రోడ్డును విస్తరించినప్పటికీ స్తంభాలు ఉండటంతో వాహనాలు వెళ్లేందుకు ఆటంకంగా మారింది. ఇప్పటికైన జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రోడ్డు స్తంభాలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

ఇబ్బందుల్లో వృద్ధులు, దివ్యాంగులు



ఐడీపీఎల్‌లో పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరం విస్తురిస్తుండడంతో పాటు వాహనదారుల తాకిడి కూడా ఎక్కువైంది. దీంతో పాదచారులు రోడ్లను కాలినడన దాటుతూ నిత్యం ప్రమాదాల బారిన పడేవారు. ప్రమాదాల నివారణకు నగరంలోని ప్రధాన కూడళ్లలో పాదచారుల వంతెనల నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్, షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాల్లో పాదచారుల వంతెనలను నిర్మించాలని నిర్ణయించారు. ఉషోదయ టవర్స్ సమీపంలోని వంతెనకు సుమారు రూ.1.5 కోట్లు, ఐడీపీఎల్ చౌరస్తాలోని వంతెనకు సుమారు రూ.80 లక్షలను వెచ్చించారు. అయితే ఐడీపీఎల్‌లోని లిఫ్ట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. యువకులు కాలినడకన పైకి వెళ్తున్నారు. కానీ వృద్ధులు, దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని లిఫ్ట్‌ను సైతం ఏర్పాటు చేశారు. కానీ లిఫ్ట్ సరిగా పనిచేయకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన లిఫ్ట్‌ను బాగుచేయాలని కోరుతున్నారు.

ఆలోచనలేకుండా నిర్మాణం..

చింతల్, ఐడీపీఎల్ చౌరస్తాల్లో ఎక్కువగా రోడ్డు దాటే పాదచారుల కోసం ఐడీపీఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఏమాత్రం ఆలోచన లేకుండా లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన వంతెన ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, అదే గణేష్‌నగర్‌లో లేదా చింతల్‌లో ఏర్పాటు చేస్తే బాగుండని పలువురు సూచిస్తున్నారు. అదేవిధంగా షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాలో కాకుండా సాగర్ హోటల్ సమీపంలో ఏర్పాటుచేస్తే బాగుండని పలువురు తెలుపుతున్నారు.



కార్మికులతో కలిసి మాట్లాడుతున్న శ్రీనివాస్

కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

నిజాంపేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమావేశం కార్మిక నాయకురాలు నర్సమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పాలబిందెల శ్రీనివాస్, మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెలా ఆరోగ్య పరీక్షలు చేయడానికి ఆస్పత్రిలో కార్మికుల కోసం ఉచిత వైద్య క్యాంప్ ఏర్పాటు చేయాలని, చీపుర్లు, చెప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాలబిందెల శ్రీనివాస్, అధ్యక్షుడిగా ఆసి యాదయ్య, కార్యదర్శిగా దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్సమ్మ, భాగ్యమ్మ, సహాయ కార్యదర్శులుగా అమృతమ్మ, యాదమ్మ, లక్ష్మీ, నాగమ్మ, శ్రీను, నాగయ్య, కృష్ణ, లక్ష్మీనారాయణ, నియమితులయ్యారు.

అమ్మగారూ.. నాపై దయ చూపండి

- చాయ్ డబ్బాను తీసుకెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు
- సర్కిల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న వృద్ధురాలు



డబ్బా ఇప్పించాలని వేడుకుంటున్న పార్వతమ్మ

కుత్బుల్లాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎన్‌సీఎల్ కాలనీకి చెందిన పార్వతమ్మకు ఎవ్వరికిరాని కష్టం వచ్చింది. జీహెచ్ఎంసీ అధికారుల తీరుతో ఆమె ఉపాధి కోల్పోయి రోడ్డున పడింది. వివరాల్లోకి వెలితే.. పార్వతమ్మ(70) భర్త గత సంవత్సరన్నర క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అప్పటి నుంచి జీడిమెట్ల డివిజన్ రెనోవా దవాఖాన వద్ద ఓ చాయ్ డబ్బా పెట్టుకుని గుడిసెలో ఉంటూ జీవిస్తుంది. ఆమె కుమార్తె డెలివరీ ఉండడంతో కుమార్తె ఇంటికి మూడు నెలలు వెళ్లింది. ఇటీవల తిరిగి వచ్చిన ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. తన చాయ్ డబ్బా కన్పించకపోవడంతో ఇరుగు పొరుగు వారిని అడుగగా మున్సిపల్ వారు తీసుకెళ్లారని చెప్పారు. వెంటనే ఆమె కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీస్‌కు చేరుకుని అమ్మగారూ(ఓ అధికారిణి).. నాపై దయ చూపండి. చాయ్ డబ్బా మీరు తీసుకురావడంతో ఒంటరిగా ఉండే నాకు ఉపాధి లేకుండా పోయిందంటూ విలపించింది. చాయ్ డబ్బాలో రేషన్‌కార్డుతో పాటు కొంత నగదు, విలువైన వస్తువులున్నాయని తెలుపుతూ విలపించింది. కానీ అధికారుల మనసు మాత్రం కరగలేదు. ప్రధాన రహదారిలో ఎన్నో వ్యాపారాలు చేసుకుంటారని, తాను ఓ కాలనీ వీధిలో పెట్టుకుంటే డబ్బా తీసుకెళ్లారని ఏడువడం స్థానికులను కంటతడి పెట్టించింది. ఇదిలా ఉండగా జీహెచ్ఎంసీ అధికారులు తీసుకువచ్చిన చాయ్ డబ్బా కార్యాలయం ఆవరణలో కన్పించకపోవడం గమనార్హం.



బహుమతులు విద్యార్థులకు ప్రదానం చేస్తున్న శ్రీశైలం యాదవ్

విద్యార్థులు చదువుతో పాటూ ఆటల్లో రాణించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, ఆటలు అంతే ముఖ్యమని కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు కోకో, వాలీబాల్ - 2024 సీఎం కప్పు ఆటల పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలను, ప్రశంసా పత్రాలను ఛైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మేనేజర్ వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎగిసి పడుతున్న మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విద్యుత్ షాక్‌తో డెకరేషన్ గోదాం దగ్ధం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో పెళ్లి డెకరేషన్ గోదాం కాలి బూడిదైంది. కొంపల్లి మున్సిపల్‌లోని జయభేరిలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న వెంకటేశం ఖాళీ స్థలాన్ని డి. మాధవరెడ్డి లీజ్‌కు తీసుకున్నాడు. ఆ స్థలంలో గోదాంను ఏర్పాటు చేసి, అందులో పెళ్లి డెకరేషన్ సామగ్రిని నిలువ చేస్తుంటారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గోదాంలో ఒక్క సారిగా దట్టమైన మంటలు వ్యాపించి, పొగ రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. చుట్టు ప్రక్కల ఉన్న అపార్టుమెంట్ వాసులు, కాలనీవాసులు గమనించి పేట్‌బషీరాబాద్ పోలీసులకు, జీడిమెట్ల అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను చల్లార్చారు. దీంతో ఎటువంటి ప్రాణ నష్టం జరుగపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



గుంతలతో వాహనదారుల ఇబ్బందులు



బురద రోడ్డులో ఇబ్బందులు పడుతున్న పాదచారులు



నిజాంపేట్ గ్రామంలో పైప్‌లైన్ పనులు పూర్తయిన వేయని రోడ్డు

గుంతలమయంగా రోడ్లు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పూర్తి స్థాయిలో రోడ్లు నిర్మించాలని స్థానికుల డిమాండ్

నిజాంపేట్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ నిజాంపేట్ విలేజ్‌లోని రోడ్లన్నీ కంకర తేలి, గుంతల మయంగా మారాయి. ఈ సమస్యతో వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పాత గ్రామ పంచాయితీరోడ్డుకు ఇరు వైపులా పైప్‌లైన్ వేయించిన అధికారులు వెంటనే రోడ్డు నిర్మించాల్సి ఉంది. కానీ నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారే ఆరోపణలు వస్తున్నాయి. ఈ రోడ్డు మీదుగా వాహనాల రాకపోకలతో పాటు, పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, నిజాంపేట పాత పంచాయితీ కార్యాలయంలో ప్రక్కనే గుంతలు మయంగా మారిన రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించాలని కోరుతున్నారు. నిజాంపేట్ గ్రామ కమాన్ నుంచి విలేజ్‌లోకి వస్తున్న రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద రోడ్డుపై కంకర తేలి ప్రమాదకరంగా మారింది. దీనికి కూడా మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



నిజాంపేట్ ప్రధాన రహదారి సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద కొట్టుకు పోయిన రోడ్డు

ప్రధాన కూడళ్లలో సిగ్నళ్లు ఏర్పాటు చేయాలి

గాజులరామారం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): చౌరస్తాలలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు ఎక్కువవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం, గాజులరామారం గ్రామం, దేవేందర్‌నగర్ చౌరస్తాలలో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. దీనికి తగ్గట్టుగా రోడ్లు వెడల్పు లేకపోవడంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో గంటల కొద్ది వాహనదారులు రోడ్లపైనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సమయానికి ఆఫీసులకు వెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాజులరామారం చౌరస్తాలలోనే ట్రాఫిక్ పోలీసులు ఉండడం, మిగతా రెండు చౌరస్తాలలో ఉండకపోవడంతో ఇక్కడ క్లియర్ అయిన వాహనాలు ఆ ప్రాంతాలలో జామ్ అవుతున్నాయి. దేవేందర్‌నగర్ చౌరస్తా మూల మలుపులో గది ఉండడం, భారీ వాహనాలు ఆ రోడ్డు గుండా ప్రగతినగర్, నిజాంపేట, దుండిగల్‌కు వెళ్తుండడం ఇటువైపు కూకట్‌పల్లి నుంచి మహదేవపురం చౌరస్తా మీదుగా దేవేందర్‌నగర్ నుంచి నిజాంపేటకు వెళ్తుండడం ఈ సమస్య తలెత్తుతోంది. గతంలో మహదేవపురం, దేవేందర్‌నగర్ చౌరస్తాలలో అనేక ప్రమాదాలు చోటు చేసుకుని ఆస్పత్రిపాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఎదురుగా వచ్చే భారీ వాహనాన్ని తప్పించబోయి ద్విచక్రవాహనదారుడు వాహనాన్ని ఢీకొని గాయాలపాలయ్యారు. వెనుక టైర్ కింద పడాల్సిన వ్యక్తి అప్రమత్తం కావడంతో పెను ప్రమాదమే తప్పిందని, అందరు చూస్తుండగానే బోరున విలపించాడు. ఇలాంటి సంఘటనలు అనేక జరుగుతున్నా అధికారులు తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు. కానీ వాహనాల తాకిడిని అదుపు చేయడంలో విఫలమవుతున్నారని పలు కాలనీల వాసులు తెలుపుతున్నారు. అలాగే గాజులరామారం చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటుకు ఎన్నో సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డుకు ఇరువైపుల దిమ్మెలను ఏర్పాటు చేసి అలాగే వదిలేశారు. దీంతో నిత్యం ఈ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ముఖ్యంగా సాయంత్రం సమయంలో సమస్య తీవ్రంగా ఉందని గాజులరామారం గ్రామస్థులు తెలిపారు.



సిగ్నళ్లులేని గాజులరామారం చౌరస్తా

ఎగ్జిబిషన్ ఏర్పాటుకు చెట్ల తొలగింపు



ఎగ్జిబిషన్ కనిపించేందుకు చెట్లను కొట్టి పక్కన పడేసిన దృశ్యం



సర్కిల్ ప్రహరీ పక్కనే చెట్టు కొడుతున్న యువకుడు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం పక్కనున్న గ్రౌండ్‌లో త్వరలో ఎగ్జిబిషన్ పెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎగ్జిబిషన్ రోడ్డుపై నుంచి వెళ్లే వారికి కన్పించేందుకు ఏపుగా పెరిగిన చెట్లు అడ్డుగా ఉన్నాయని నిర్వాహకులు వాటిని తొలగించారు. గ్రౌండ్‌లో చెట్లను తొలగిస్తున్నా అధికారులు మిన్నకుండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెట్లను పెంచితేనే భవిష్యత్, చెట్లు ఆరోగ్యానికి మెట్లు అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళ్తుంటే అధికారులు మాత్రం చెట్లను నరికి వేస్తున్నా పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చెట్లను నరికించినందుకు ఎగ్జిబిషన్ జరుగకుండా చూడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

ఈ విషయంపై హార్టికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్‌ను వివరణగా.. చెట్లను తొలగించే అధికారం వారికి లేదన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యూనివర్సిటీ బోర్డుల ద్వారా నియామకాలు చేపట్టాలి

- నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు గౌడ్

తార్నాక, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాలకు ఉన్న స్వయం ప్రతిపత్తిని దృష్టిలో ఉంచుకుని వాటిలో యూనివర్సిటీ బోర్డు ద్వారా నియామకాలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు భైరు నాగరాజు గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన ఓయూలో విలేకరులతో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వివిధ ప్రొఫెసర్ల పోస్టులను ప్రత్యేక కమిషన్ ద్వారా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని, అయితే, ప్రత్యేక కమిషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటంతో నియామక ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వర్సిటీల బోర్డు ద్వారా పరీక్షలు నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీలకు అనుమతి ఇవ్వాలని నాగరాజు గౌడ్ కోరారు.



భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్

సుభాష్‌నగర్‌లో ఒరిగిన స్తంభం

జీడిమెట్ల, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో శుక్రవారం సాయంత్రం భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. కారు, ఆటోను ఢీకొట్టడంతో, ఆటో విద్యుత్ స్తంభానికి బలంగా తగలడంతో స్తంభం రోడ్డుపైకి ఒరిగింది. దీంతో రోడ్డుపై పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే అక్కడకి చేరుకుని రోడ్డుపైన ఒరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం వేసే పనిలో నిమగ్నమయ్యారు. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు.

అత్తింటి వేధింపులు తాళలేక

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

రాయదుర్గం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భర్త, అత్తల వేధింపులు తాళలేని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చిత్తాపూర్ గ్రామానికి చెందిన మొక్కపాటి శ్రీనివాసరావు పెద్ద కుమార్తె వెంకట నాగలక్ష్మి (28) మియాపూర్ మాతృ శ్రీనగర్‌లో ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. నాగలక్ష్మికి 2018లో వివాహం చేయగా, ఓ పాప పట్టింది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో 2019లో విడాకులు తీసుకున్నారు. దీంతో తల్లిదండ్రులు నాగలక్ష్మికి నగరంలో ఉంటున్న ఏలూరుకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ మనోజ్‌కు ఇచ్చి ఈ ఏడాది ఆగస్టు 22న రెండో వివాహం జరిపించారు. పెళ్లైన నాటి నుంచి నాగలక్ష్మిని మనోజ్ కొడుతూ, దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడు. అతడికి మనోజ్ తల్లి సహకరించేది. నాగలక్ష్మికి తల్లిదండ్రులు గతంలో తమ స్వగ్రామంలో 1.5 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఆ భూమిని తన పేరు మీద రాయాలని, ఆ భూమిపై వచ్చే ఆదాయం తనకే ఇవ్వాలని నాగలక్ష్మిని భర్త వేధించేవాడు. ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దే ఉండే అతను భార్యను వేధించడమే పనిగా పెట్టుకున్నాడు. అంతేకాకుండా నాగలక్ష్మికి మొదటి భర్త ద్వారా పుట్టిన పాపను హాస్టల్‌లో వేస్తానని బెదిరించేవాడు. భర్త తనను వేధిస్తున్న తీరును నాగలక్ష్మి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పేది. తల్లిదండ్రులను వచ్చి తన సమస్యను పరిష్కరించాలని కోరేది. ఇదే క్రమంలో కొద్ది రోజులుగా మనోజ్ భార్యను విపరీతంగా కొడుతున్నాడు. ఇదిలా ఉండగా.. నాగలక్ష్మి విషం తాగిందని, ఆస్పత్రిలో చేర్చామని మనోజ్ ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. ఆస్పత్రిలో చేరిన నాగలక్ష్మి చికిత్స పొందుతూ గురువారం రాత్రి చనిపోయింది. తన కుమార్తె మృతికి ఆమె భర్త మనోజ్, అత్త లక్ష్మిల వేధింపులే కారణమని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మియాపూర్ పోలీసులు తెలిపారు.

మానవమేధస్సుతో పోలిస్తే 'ఏఐ' పరిమితం

- గ్లోబల్‌గ్యాన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ అద్దేపల్లి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మానవ మేధస్సుతో పోలిస్తే కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిధి పరిమితమని గ్లోబల్ గ్యాన్ లీడర్‌షిప్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ అద్దేపల్లి అన్నారు. మానవ మేధస్సు 2.0 ఏఐ యుగంలో నాయకత్వం కోసం అదనపు నైపుణ్యాలు అనే అంశంపై ఆన్‌లైన్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానవ సామర్థ్యం మెరుగుపరుచుకోవడానికి ఏఐపై ఆధారపడాల్సిన అవసరం ఉందన్న ఆయన ఆవిష్కరణ, నిర్ణయాలను తీసుకోవడంలో ప్రొఫెషనల్స్‌కు సహాయపడవచ్చన్నారు. సమావేశంలోనే ఏఐ ఫర్ బిజినెస్ లీడర్స్ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు.

పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని గుర్తుచేసుకోవాలి



సమావేశంలో పాల్గొన్న కిరాక్ ఆర్పీ, పొట్టి శ్రీరాములు మనుమరాళ్లు అనురాధ, ప్రొ. రేవతి

పంజాగుట్ట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారు పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగాన్ని స్మరించుకోవాలని, ఆయన తెలుగు వారి కోసం ప్రాణత్యాగం చేశారని జబర్దస్త్ కిరాక్ ఆర్పీ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పొట్టి శ్రీరాములు మనుమరాళ్లు అనురాధ, ప్రొఫెసర్ రేవతిలతో కలిసి ఆయన మాట్లాడారు. పొట్టి శ్రీరాములు తెలుగువారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేశారన్నారు. శ్రీరాములు అక్క కుమారుడు ఎస్.ఆర్.గుప్తా చివరి వరకు ఆయన వెనుకే ఉన్నారన్నారు. ఆయన కుమార్తె ప్రొఫెసర్ రేవతి, అనురాధ మాట్లాడుతూ.. డిసెంబరు 15న ఏపీ ప్రభుత్వం ఆయన ఆత్మార్పణ దినంగా ప్రకటించిందన్నారు.

పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

ఇబ్బందుల్లో వృద్ధులు, దివ్యాంగులు



ఐడీపీఎల్‌లో పనిచేయని పాదచారుల వంతెన లిఫ్ట్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరం విస్తరిస్తుండడంతో పాటు వాహనదారుల తాకిడి కూడా ఎక్కువైంది. దీంతో పాదచారులు రోడ్లను కాలినడన దాటుతూ నిత్యం ప్రమాదాల బారిన పడేవారు. ప్రమాదాల నివారణకు నగరంలోని ప్రధాన కూడళ్లలో పాదచారుల వంతెనల నిర్మాణానికి గత ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్, షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాల్లో పాదచారుల వంతెనలను నిర్మించాలని నిర్ణయించారు. ఉషోదయ టవర్స్ సమీపంలోని వంతెనకు సుమారు రూ.1.5 కోట్లు, ఐడీపీఎల్ చౌరస్తాలోని వంతెనకు సుమారు రూ.80 లక్షలను వెచ్చించారు. అయితే ఐడీపీఎల్‌లోని లిఫ్ట్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. యువకులు కాలినడకన పైకి వెళ్తున్నారు. కానీ వృద్ధులు, దివ్యాంగులను దృష్టిలో పెట్టుకుని లిఫ్ట్‌ను సైతం ఏర్పాటు చేశారు. కానీ లిఫ్ట్ సరిగా పనిచేయకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వంతెన లిఫ్ట్‌ను బాగుచేయాలని కోరుతున్నారు.

ఆలోచనలేకుండా నిర్మాణం..

చింతల్, ఐడీపీఎల్ చౌరస్తాల్లో ఎక్కువగా రోడ్డు దాటే పాదచారుల కోసం ఐడీపీఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఏమాత్రం ఆలోచన లేకుండా లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన వంతెన ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, అదే గణేష్‌నగర్‌లో లేదా చింతల్‌లో ఏర్పాటు చేస్తే బాగుండని పలువురు సూచిస్తున్నారు. అదేవిధంగా షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాలో కాకుండా సాగర్ హోటల్ సమీపంలో ఏర్పాటుచేస్తే బాగుండని పలువురు తెలుపుతున్నారు.

కూరగాయల కోసం వెళ్లిన ఇద్దరు బాలురు అదృశ్యం



రోషన్ (ఫైల్)



లట్టు (ఫైల్)

బోరబండ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కూరగాయాలు తీసుకొచ్చేందుకు మార్కెట్‌కి వెళ్లిన ఇద్దరు బాలురు అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ లంబగుండుకు చెందిన రోషన్ (12), లట్టు(10)లను గురువారం లట్టు తల్లి జాహేద కూరాగాయల కోసం రూ.500 మార్కెట్‌కి పంపించింది. అయితే వాళ్లు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో లట్టు తల్లి జాహేద బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీ పరిశీలించగా బోరబండ బస్‌సాప్‌లో కూకట్‌పల్లి బస్ ఎక్కినట్లు గుర్తించారు.

ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా జ్యోతి నియామకం

రాంనగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ రాంనగర్ డివిజన్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా కోయల్కర్ జ్యోతి నియమితులయ్యారు. ఆమె నియామకాన్ని ఫిలిం సెన్సార్ బోర్డు హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ షీపాలికుమార్ శుక్రవారం ప్రకటించి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాగ్‌లింగంపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.